# విభారె
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY

PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి శనివారం 04-01-2025 సంపుటి : 06 సంచిక : 91 పేజీలు : 8 వెల : రూ 3-00


### నేవీ డే రిహార్సల్లో కమాండోలకు తప్పిన ప్రమాదం

భువనేశ్వర్‌భారత నౌకాదళం ఆధ్వర్యంలో ఒడిశాలోని పూరీ తీరంలో డిసెంబర్ 4న 'నేవీ డే' నిర్వహించనున్నారు. దీనిలో భాగంగా గురువారం నేవీ డే రిహార్సల్స్లో పాల్గొన్న కమాండోలకు పెద్ద ప్రమాదం తప్పింది. కిందికి దిగుతుండగా కమాండోల పారాషూట్లు ఢీకొన్నాయి. పారాషూట్లు ఢీకొనడంతో సముద్రంలో కమాండోలు పడిపోయారు. వెంటనే అప్రమత్తమై నేవీ సిబ్బంది ఆ కమాండోలను రక్షించారు.


ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి
రి.నెం. 119/2015
ఆళ్ళగడ్డ, కర్నూలు జిల్లా
ఉచిత కళ్యాణ మండపం
స్వయం ఉపాధి శిక్షణ
ఉచిత రక్తదానము
ఉచిత న్యాయ సలహాలు
ఉచిత కంప్యూటర్ శిక్షణ
సంప్రదించవలసిన చిరునామా
అధ్యక్షులు ఆవుల విజయభాస్కర రెడ్డి అడ్వకేట్,B.A:L.L.B
ఆళ్లగడ్డ
9440232308,9494498787


# నేను ఎలా జీవిస్తున్నానో ప్రజలకు తెలుసు

## కావాలంటే అద్దాల మేడలో ఉండేవాడ్నీ : ప్రధాని మోడీ



న్యూఢిల్లీ, జనవరి 3(ఆంధ్రరేఖ. ప్రతినిధి): మోదీ తన కోసం ఏమీ నిర్మించుకోలేదన్న విషయం ఈ దేశ ప్రజలకు తెలుసు అని, కానీ పేద ప్రజల కోసం మాత్రం నాలుగు కోట్ల ఇళ్లు నిర్మించినట్లు ప్రధాని తెలిపారు. ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ.. నేను కూడా అద్దాల మేడ కట్టుకునేవాడిని అంటూ ఆమ్ ఆద్మీ పార్టీని ఆయన విమర్శించారు. ఇటీవల నిర్మించిన ఢిల్లీ సీఎం నివాసం కోసం భారీ మొత్తంలో ఖరీదైన వస్తువులను వాడారు. దానిపై ఆరోపణలు వస్తున్నాయి. పబ్లిక్ వర్క్స్ శాఖ రిలీజ్ చేసిన ఇన్వెంటరీలో విస్తుపోయే లెక్కలు ఉన్నాయి. సీఎం బంగ్లా కోసం చాలా హైఎండ్ ఎలక్ట్రానిక్ వస్తువుల్ని వాడినట్లు ఉన్నది. దీంతో బీజేపీ, ఆమ్ ఆద్మీ మధ్య రాజకీయ

అన్నాహజారేను ముందు పెట్టి, కొందరు నిజాయితీలేని వాళ్లు ఢిల్లీని ఆపదలోకి నెట్టేశారని, ఆప్ పార్టీ.. ఢిల్లీపై ఆపదలా పడి, మొత్తం దోచేసుకుంటోందని ప్రధాని విమర్శించారు. రాజకీయ, ఆర్థిక స్థిరత్వానికి ఇండియా సింబల్‌గా మారిందన్నారు. 2025లో భారత పాత్ర మరింత బలపడిందన్నారు. ఈ ఏడాది ప్రపంచ పట్టికలో ఇండియాను మరింత ఉన్నత స్థానంలో నిలపాలన్నారు. ఇండియాను అతి పెద్ద ఉత్పత్తి దేశంగా మార్చాలన్నారు. ఢిల్లీ అభివృద్ధికి ఇది చాలా ముఖ్యమైన రోజు అని ప్రధాని మోదీ తన ట్వీట్‌లో వెల్లడించారు. జుగ్గి-జోప్రి అర్బన్ రీడెవలప్‌మెంట్ ప్రాజెక్టుకు చెందిన 1675 ఫ్లాట్లను ప్రధానిమోదీఆవిష్కరించారు. అశోక్ విహార్ ఏరియాలోని స్వాభి మాన్ అపార్ట్‌మెంట్‌లో నిర్మించిన ఈబ్ల్యూఎస్ ఫ్లాట్లకు చెందిన లబ్ధిదారులకు

# సావిత్రీ బాయి ఉద్యమ స్ఫూర్తి అందరికీ ఆదర్శం : చంద్రబాబు

అమరావతి జనవరి 3(ఆంధ్రరేఖ. ప్రతినిధి): స్త్రీ విద్యపై ప్రప్రథమంగా గళమెత్తిన ఉద్యమకారిణి, ఆదర్శ ఉపాధ్యాయురాలు సావిత్రీ బాయి పూలే అని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. సావిత్రిబాయి 194 వ జయంతి సందర్భంగా ట్విటర్ (ఎలితిబిబివతీ) వేదిక ద్వారా ఘననివాళి అర్పించారు.కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి, అంటరానితనానికి వ్యతిరేకంగా ఉద్యమించిన సావిత్రీ బాయి స్ఫూర్తి అందరికీ ఆదర్శమన్నారు. ఆనాటి కట్టుబాట్లను కాదని 1848లోనే సావిత్రిబాయి పూలే పూణేలో మొట్టమొదటి బాలికల పాఠశాలను ప్రారంభించడం అనేది అసామాన్య విషయమన్నారు. ఆనాటి ఆమె



చొరవ తెలుగుదేశం పార్టీ మహిళా సాధికారత సిద్ధాంతానికి ఆలంబనగా మారి మహిళా రిజర్వేషన్లకు దారి తీసిందని గుర్తు చేశారు.

# ఢిల్లీపై ప్రధాని వరాల జల్లు

## రూ.4,500 కోట్ల విలువైన వివిధ పథకాల ప్రారంభం

న్యూఢిల్లీ,జనవరి3(ఆంధ్రరేఖ. ప్రతినిధి) :ఢిల్లీ రాష్ట్ర ప్రజలకు ప్రధాని నరేంద్ర మోడీ నేడు రూ. 4,500 కోట్ల విలువైన వివిధ పథకా లను కానుకగాఅందించనున్నారు.ప్రధాని మోదీ శుక్రవారం వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించి, శంకుస్థాపన చేసారు. 'అందరికీ హౌసింగ్' ప్రతిజ్ఞలోభాగంగా, ఢిల్లీలోని అశోక్ విహార్‌లోని స్వాభిమాన్ అపార్ట్‌మెంట్‌లో ఇన్-సిటు స్లమ్ రిహాబిలిటేషన్ ప్రాజెక్ట్ కింద మురికివాడల కోసం నిర్మించిన కొత్త ఎలాట్‌లను ప్రధాని మోదీ శుక్రవారం సందర్శించారు. ఢిల్లీలో ర్యాలీకి ముందు ప్రధాని మోడీ ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక వీడియోను పోస్ట్ చేశారు. ఢిల్లీ ప్రజలకు మెరుగైన అవకాశాలు, నాణ్యమైన జీవితాన్ని అందించాలనే మా అచంచలమైన నిబద్ధతఈరోజు ప్రారంభించబడుతున్న ప్రాజెక్టులలో ప్రతిబింబిస్తుందని రాసుకొచ్చారు. ఢిల్లీలోని అశోక్ విహార్‌లో మురికివాడల కోసం కొత్తగా నిర్మించిన 1,675 ఫ్లాట్‌లను ప్రధాని మోదీ ప్రారంభించి, అర్హులైన లబ్దిదారులకు స్వాభిమాన్ అపార్ట్‌మెంట్ల తాళాలను అందజేసారు. కొత్తగా నిర్మించిన ప్రారంభోత్సవం ఢిల్లీ డెవలప్‌మెంట్ అథారిటీ ద్వారా రెండవ విజయవంతమైన ఇన్-సిటు స్లమ్



పునరావాస ప్రాజెక్ట్‌ను పూర్తి చేసింది. ఈ ప్రాజెక్ట్ ముఖ్య లక్ష్యం ఢిల్లీలోని మురికివాడల నివాసులకు తగిన సౌకర్యాలతో మెరుగైన, ఆరోగ్యకరమైన జీవన వాతావరణాన్ని అందించడం. ఇక నిర్మాణానికి ప్రభుత్వం రూ. 25 లక్షలు వెచ్చించగా.. అర్హులైన లబ్దిదారులు మొత్తం సొమ్ములో 7 శాతం లోపే చెల్లించనున్నారు. అలాగే ఢిల్లీ యూనివర్శిటీలో రూ. 600 కోట్ల కంటే ఎక్కువ వ్యయంతో మూడు కొత్త ప్రాజెక్టులకు ప్రధాని మోడీ శంకుస్థాపన చేయనున్నారు. ఇది తూర్పు ఢిల్లీలోని సూరజ్మల్ విహార్ లోని తూర్పు క్యాంపస్‌లో ఒక అకడమిక్ బ్లాక్, ద్వారకలోని పశ్చిమ క్యాంపస్‌లో ఒక అకడమిక్ బ్లాక్‌ని కలిగి ఉంటుంది. అలాగే నజఫ్‌గఢ్‌లోని రోషన్‌పురాలోని వీర్ సావర్కర్ కళాశాల భవనం కూడా ఉంది. వీటిలో విద్య కోసం అత్యాధునిక సౌకర్యాలు కల్పించనున్నారు.

# మరోసారి విదేశాలకు జగన్..

## పర్మిషన్ కోసం సీబీఐ కోర్టులో పిటిషన్!



హైదరాబాద్ జనవరి 3(ఆంధ్ర రేఖ. ప్రతినిధి):విదేశీ పర్యటనకు వెళ్లేందుకు అనుమతి ఇవ్వాలని నాంపల్లి సీబీఐ కోర్టులో ఏపీ మాజీ సీఎంవైఎస్‌జగన్మోహన్ రెడ్డి పిటిషన్‌దాఖలు చేశారు. ఈ నెల 11 నుంచి 15వ తేదీ వరకు విదేశీ పర్యటనకు అనుమతి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. కుటుంబసమేతంగా యూకేకు వెళ్లనున్నట్లు పిటిషన్‌లో వివరించారు. కాగా జగన్ పిటిషన్‌పై కౌంటర్ దాఖలు చేయాలని సీబీఐని న్యాయస్థానం ఆదేశించింది.అక్రమాస్తుల కేసులో నిందితుడిగా ఉన్న జగన్.. ఎప్పుడు విదేశాలకు వెళ్లాలన్న సీబీఐ కోర్టు అనుమతి తీసుకోవడం తప్పనిసరి అన్న సంగతి తెలిసిందే. ఇదిలా ఉంటే, అధికారం కోల్పోయిన తర్వాత జగన్ రెండుసార్లు విదేశాలకు వెళ్లొచ్చారు. ముందుగా మే 16వ తేదీ నుంచి జూన్ 1వ తేదీ మధ్యలో లండన్, ఫ్రాన్స్, స్విట్జర్లాండ్ దేశాల్లో ఆయన పర్యటించి వచ్చారు. అనంతరం తన కుమార్తె పుట్టినరోజు సందర్భంగా సెప్టెంబర్ 3 నుంచి 25వ తేదీ వరకు యూకే వెళ్లేందుకు కూడా సీబీఐ అనుమతినిచ్చింది. ఇప్పుడు తాజాగా మూడోసారి కుటుంబసమేతంగా విదేశాలకు వెళ్లేందుకు పర్మిషన్ ఇవ్వాలని సీబీఐ న్యాయస్థానాన్ని జగన్ ఆశ్రయించారు.

# పంట రుణాలు మంజూరుకు సంబంధించి స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ నిర్ధారణ

## జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

కర్నూలు, జనవరి 03 ( విభారె) రైతులకు పంట రుణాలు మంజూరుకు సంబంధించి స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ నిర్ధారించడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో డిస్ట్రిక్ట్ కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సాంకేతిక సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ, మత్స్యశాఖ, ఉద్యాన, పశు సంవర్థక శాఖలకు సంబంధించి వివిధ రకాల రుణాల మంజూరు కోసం స్కేల్ ఆఫ్ ఫైనా న్స్ ను నిర్ధారిం చడం జరిగింద న్నారు.. స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ వరి పంటకు ఎకరాకు ఖరీఫ్‌లో రూ. 46 వేల నుంచి రూ. 50 వేలు, జొన్న పంటకు ఎకరాకు రూ. 22 వేల నుండి రూ. 24 వేలు, కొర్ర పంటకు ఎకరాకు రూ. 15 వేల నుండి



రూ. 16వేలు,కం పంటకు ఎకరాకు రూ. 22 వేల నుండి రూ. 25 వేలు, పెసర పంటకు ఎకరాకు రూ. 22వేల నుండి రూ. 24 వేలు నిర్ధారించడం జరిగిందన్నారు..అలాగే వేరుశనగ, పసుపు, మామిడి, జామకాయ, సపోటా, టమాటో, రోజా పూలు, కనకాంబరాలు, పుచ్చకాయ, ఆముదం, దానిమ్మ, బంతిపూలు తదితర ఉద్యాన పంటలకు కూడాస్కేల్‌ఆఫ్‌ఫైనాన్స్ నిర్ణయించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు... అదే విధంగా జెర్సీ ఆవులు, గేదెలు, పొట్టేళ్ళ,పౌల్ట్రీలకుసంబంధించిన దాణా, వెటర్నరీ ఎయిడ్ కి, మత్స్యశాఖకు సంబంధించి ఫిష్ కల్చర్, నెట్స్ తదితర అంశాలకు సంబంధించి సేల్ జిల్లా స్థాయి సాంకేతిక కమిటీ ఆధ్వర్యంలో స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ నిర్ణయించడం జరిగిందన్నారు.. పెంచిన వివరాల ప్రతిపాదనలను రాష్ట్ర స్థాయి సాంకేతిక కమిటీ కి పంపించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కె డి సి సి బ్యాంక్ సీఈఓ ను ఆదేశించారు. సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, కెడిసిసి బ్యాంక్ సీఈఓ విజయ్ కుమార్, డిసిసి బ్యాంక్ జనరల్ మేనేజర్ రామాంజనేయులు, ఎల్డిఎం రామచంద్ర రావు, నాబార్డ్ డిడిఎం సుబ్బారెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వరలక్ష్మి, ఉద్యాన శాఖ అధికారి, బ్యాంకర్లు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు...

# ఉపాధి పనులు కల్పించడంలో నిర్లక్ష్యాన్ని విడనాడండి

## జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా

---విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జనవరి 03--జిల్లాలో ఉపాధి హామీ పథకం కింద వేతనదారులకు పనులు కల్పించడంలో నిర్లక్ష్యాన్ని విడనాడాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఏపిడి,ఏపీఓలను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉపాధి హామీ లక్ష్యాల ప్రగతిపై సమీక్షించారు. ఈ సమావేశంలో డ్వామా పిడి జనార్ధన్ రావు, పశుసంవర్ధక శాఖ అధికారి గోవింద నాయక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ఉపాధి హామీ కింద వేతనదారులకు పరులు కల్పించడంలో ఏపీడి, ఏపీవోలు నిర్లక్ష్యం చేస్తున్నారని పనితీరు మెరుగుపరుచుకుని నిర్దేశించిన పనుల్లో లక్ష్యాన్ని సాధించడంలో ప్రత్యేక శ్రద్ధ కనపరచాలన్నారు. లేబర్ బడ్జెట్ కింద వేతన దారులకు వంద రోజులు పని దినాలు కల్పించడంలో పూర్తిగా వెనుకబడి ఉన్నారన్నారు. జిల్లాలో 2.3 లక్షల మంది వేతనదారులు ఉంటే కేవలం 3000 మందికి మాత్రమే వందరోజుల పని దినాలు కల్పించడం నిర్లక్ష్యానికి అద్దం పడుతుందన్నారు. జిల్లాలో 6.72 లక్షల హౌసింగ్ మ్యాన్డేస్ ఉన్నప్పటికీ పనులు కల్పించలేకపోయారని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం




చేశారు. అధ్వాన రీతిలో ప్రగతి చూపిన అధికారుల ఫైళ్ళ ను సర్క్యులేట్ చేయాలని డ్వామా పీడీని కలెక్టర్ ఆదేశించారు. పనులు కల్పించే అవకాశాలు ఉన్నచోట కూడా పనులు కల్పించడంలో అశ్రద్ధ చేస్తున్నారన్నారు. లేబర్ బడ్జెట్, సరాసరి దినసరి వేతన కూలీ, గోకులం షెడ్లు తదితర అంశాలలో దిగువ స్థానంలో ప్రగతి ఉండడంపై సంబంధిత అధికారులను కలెక్టర్ ప్రశ్నిస్తూ నిర్దేశించిన పనులన్నింటినీ మార్చి 31 లోగా పూర్తిస్థాయిలో చేపట్టి పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

# ఎన్‌కౌంటర్లలో ముగ్గురు మావోయిస్టులు మృతి

ఛత్తీస్‌గఢ్, జనవరి 3 ): ఛత్తీస్‌గఢ్‌లో మరోసారి ఎన్‌కౌంటర్ చోటు చేసుకుంది. గరియాబాద్ జిల్లా ఇందగావ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సొర్నామల్ అటవీ ప్రాంతంలో పోలీసులు, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు చోటు చేసుకున్నాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు మావోలు హతమయ్యారు. అటవీ ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నారన్న సమాచారంతో స్థానిక పోలీసులు, ఎస్‌టీఎఫ్, సీఆర్‌పీఎఫ్ జవాన్లు సెర్చ్ ఆపరేషన్ చేపట్టారు. ఒడిశాలోని నవరంగపూర్‌కు చెందిన సైనికులు కూడా ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టారు. ఈ ఆపరేషన్‌లో ముగ్గురు నక్సలైట్లు హతమైనట్లు పోలీసులు వెల్లడించారు. ప్రస్తుతం ఆ ప్రాంతంలో ఆపరేషన్ కొనసాగుతున్నట్లు తెలిపారు.

# సంపాదకీయం

శుక్రవారం 03-01-2025

## ఆర్థికంగా బలపడుతున్న భారత్

భారత్ బలపడుతోంది. ఆర్థిక శక్తిగా ఎదుగుతోంది. కొవిడ్‌తో కల్లోలంగా మారిన భారత ఆర్థిక వ్యవస్థ తిరిగి గాడిన పడుతోంది. ప్రపంచంలో అత్యధిక వేగంతో ఎదుగుతున్న ఆర్థిక వ్యవస్థగా భారత నిలవనుంది. పలు రంగాలూ మెరుగైన పనితీరు కనబరుస్తున్నాయి. ముఖ్యంగా నవంబర్ నెలలో కోర్ సెక్టార్ గణాంకాలు 4.3 శాతంగా నమోదయ్యాయి.న్యూ ఇయర్ సందర్భంగా, దేశం ఆర్థిక రంగంలో ఉపశమనం కలిగించే వార్త ఇది. నవంబర్ 2024లో కోర్ సెక్టార్ 4 నెలల గరిష్ట స్థాయికి చేరుకుంది. నవంబర్ నెలలో కోర్ సెక్టార్ గణాంకాలు 4.3 శాతంగా నమోదయ్యాయి. అక్టోబర్ నెలలో ప్రధాన రంగాలు 4 శాతం దిగువన కనిపించాయి. గత ఏడాది ఇదే కాలంలో ఈ సంఖ్య దాదాపు 8 శాతంగా ఉంది. ప్రభుత్వం వివిధ కోర్ సెక్టార్ గణాంకాలను వెల్లడించింది. ఫార్మాస్యూటికల్స్, బయోటెక్నాలజీ, డిఫెన్స్, న్యూక్లియర్ ఎనర్జీ, స్పేస్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మరియు క్వాంటం కంప్యూటింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, బ్లాక్‌చెయిన్ వంటి అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలలో తన ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తూ 2024 సంవత్సరం భారతదేశానికి కీలకమైన సంవత్సరంగా గుర్తింపునిచ్చింది. పరివర్తన విధానాలు, ఆవిష్కరణలు భారతదేశాన్ని ప్రపంచవ్యాప్తంగా నాయకత్వ స్థానానికి నడిపించాయి. స్థిరమైన, సమ్మిళిత వృద్ధికి దోహదపడ్డాయి. ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్ (ఖఒఎ), బల్క్ డ్రగ్ పార్క్స్ వంటి కార్యక్రమాల ద్వారా ఆధారితమైన 2024తో ముగిసిన దశాబ్దంలో భారతదేశ ఔషధ ఎగుమతులు 15 బిలియన్ల డాలర్ల నుండి 28 బిలియన్ డాలర్లకు పెరిగాయి. బయోటెక్నాలజీ 2014లో 10 బిలియన్ల నుండి 2024లో జూఅ 130 బిలియన్లకు 13 రెట్లు విస్తరించింది. 2030 నాటికి 300 బిలియన్ డాలర్లు లక్ష్యంగా పెట్టుకుంది. 2024లో పురోగతిలో భారత్ మొట్టమొదటి స్వదేశీ యాంటీబయాటిక్, నాఫిత్రోమైసిన్, డ్రగ్-రెసిస్టెంట్ న్యుమోనియాకు వ్యతిరేకంగా విప్లవాత్మక చికిత్సను అందిస్తోంది. క్యాన్సర్ కోసం దేశంలోనే మొట్టమొదటి స్వదేశీ అంఖీ-చ సెల్ థెరపీ అయిన ఔవలీఅంఖీ19 అందుబాటులోకి వచ్చింది. 30 సంవత్సరాల తర్వాత పెన్సిలిన్ ఉ ఉత్పత్తిని పునఃప్రారంభించడం భారతదేశ ఔషధాల స్వయం-విశ్వాసాన్ని బలపరిచింది. ప్రపంచవ్యాప్తంగా, ఔషధ సరఫరా సవాళ్లను పరిష్కరించడానికి భారతదేశం దక్షిణ కొరియా, అమెరికా, జపాన్, ఇజ లతో పాటు బయోఫార్మాస్యూటికల్ అలయన్స్‌లో చేరింది. విప్తవాత్మక సంస్కరణలు 2024లో దేశీయ ఉత్పత్తిని రికార్డు స్థాయిలో రూ.1.27 లక్షల కోట్లకు పెంచాయి. ఎగుమతులు 30 రెట్లు పెరిగాయి.ఇక నవంబర్ 2024లో ఎనిమిది ప్రధాన మౌలిక సదుపాయాల రంగాల ఉత్పత్తి 4.3 శాతం క్షీణించింది. విశేషమేమిటంటే అక్టోబర్‌లో ఈ సంఖ్య 3.7 శాతంగా నమోదైంది. నెలవారీ ప్రాతిపదికన, ఈ రంగాల ఉత్పత్తి వృద్ధి నవంబర్‌లో నాలుగు నెలల గరిష్ట స్థాయికి చేరుకుంది. మరోవైపు, ఏడాది క్రితం ఇదే నెలలో ఇది 7.9 శాతంగా ఉంది. అంటే వార్షిక ప్రాతిపదికన కోర్ సెక్టార్‌లో పెద్ద క్షీణత కనిపించింది. నవంబర్ 2024లో ముడి చమురు, సహజ వాయువు ఉత్పత్తి క్షీణించింది. బొగ్గు 7.5 శాతం, రిఫైనరీ ఉత్పత్తులు-7.5 శాతం, ఎరువులు- 2.9 శాతం, ఉక్కు రెండు శాతం, విద్యుత్ ఉత్పత్తి వృద్ధి 4.8 శాతం, నమోదైంది. గతేడాది నవంబర్‌లో బొగ్గు ఉత్పత్తి 10.9 శాతం, రిఫైనరీ ఉత్పత్తులు 12.4 శాతం, ఎరువులు 3.3 శాతం, ఉక్కు 9.7 శాతం, విద్యుత్ 5.8 శాతం. సమీక్షలో ఉన్న నెలలో, సిమెంట్ ఉత్పత్తి పెరుగుదల వేగం 13 శాతానికి పెరిగింది.ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్-నవంబర్ మధ్యకాలంలో కీలకమైన మౌలిక రంగాల వృద్ధి రేటు 4.2 శాతంగా ఉంది. గత ఆర్థిక సంవత్సరం ఇదే కాలంలో ఇది 8.7 శాతంగా ఉంది. ఎనిమిది ప్రధాన ప్రాథమిక పరిశ్రమలలో బొగ్గు, ముడి చమురు, సహజ వాయువు, రిఫైనరీ ఉత్పత్తులు, ఎరువులు, ఉక్కు, సిమెంట్, విద్యుత్ ఉన్నాయి. పారిశ్రామిక ఉత్పత్తి సూచీ (ఐఐపీ)లో 40.27 శాతం వాటాను కలిగి ఉంది. చీఫ్ ఎకనామిస్ట్, అదితి నాయర్, కోర్ సెక్టార్ పనితీరులో క్రమానుగత పెరుగుదల, ముఖ్యంగా సిమెంట్ ఉత్పత్తిలో బలమైన వృద్ధికి కారణమైందని అన్నారు. నవంబర్ 2024లో ఎఎఖ 5-7 శాతం వృద్ధి చెందుతుందని మేము భావిస్తున్నామని, ఇది ప్రధానంగా వేగవంతమైన మౌలిక సదుపాయాల రంగం వృద్ధి నుండి ప్రయోజనం పొందుతుందని ఆయన అన్నారు.కొత్త ఏడాది ఐటీ రంగానికి కలిసొచ్చేలా ఉంది. ఐటీ ఉద్యోగ నియామకాల్లో దాదాపు 20 శాతం వృద్ధి కనిపించే అవకాశం ఉందని హ్యూమన్ రిసోర్సెస్ (హెచ్‌ఆర్) ప్లాట్‌ఫామ్ ఫస్ట్‌మెరిడియన్ బిజినెస్ సర్వీసెస్ తెలిపింది. 2024 ఏడాది మొత్తం ఒక్కసారి కలియజూస్తే.. వేగవంతమైన డిజిటల్ పరివర్తన, అభివృద్ధి చెందుతున్న టెక్ ఉద్యోగ ప్రొఫైల్‌ను గమనించవచ్చు. దీని ప్రభావంతో ఐటీ ఉద్యోగాలకు డిమాండ్ భారీగా పెరిగింది. దీంతో 2025లో కొత్త ఉపాధి అవకాశాలలో ఇంటియన్ ఎం, టెక్ ఎకోసిస్టంలో 17 శాతం వృద్ధి ఖాయం అని ఫస్ట్‌మెరిడియన్ బిజినెస్ సర్వీసెస్ నివేదిక వెల్లడించింది. ఫస్ట్‌మెరిడియన్ బిజినెస్ సర్వీసెస్ సీఈఓ, ఐటీ స్టాఫింగ్ సునీల్ నెహ్రా మాట్లాడుతూ.. కోవిడ్ సంక్షోభం తర్వాత ఐటీ రంగం తిరిగి ఊపందుకుంది. 2025లో మరింత వృద్ధి కొనసాగుతుంది. సమయంలో అప్లికేషన్ డెవలపర్‌లు, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు, ఆవలూ జూబ ఇంజనీర్లు, ంఎ, ఓఒ, సైబర్ వంటి ప్రొఫైల్‌లలో సగటున 20 శాతం పెరుగుదల ఖాయమని తెలిపారు. దీనితోపాటు 2024లో ట్రెండ్ సృష్టించిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ 2025లో మరింత వేగవంతంగా అభివృద్ధి చెందుతుందని నెహ్రా పేర్కొన్నారు. ఈ రంగంలో డేటా అనలిస్ట్‌లు, డేటా ఇంజనీర్లు, డేటా సైంటిస్టులు వంటి ఇతర ప్రొఫైల్స్‌కు అధిక డిమాండ్ రానుంది. 2028 నాటికి ఒక్క ఉవని-ంఎ ఇండస్ట్రీలోనే ఏకంగా 10 లక్షల కొత్త ఉద్యోగావకాశాలు సృష్టిస్తుందని ఆయన అంచనా వేశారు. జెనరేటివ్ ంఎ ఇంజనీర్, అల్గారిథమ్ ఇంజనీర్, ంఎ సెక్యూరిటీ స్పెషలిస్ట్ వంటి ఉవని-ంఎ జాబ్స్‌కు వేతనాలు గతేడాది కంటే భారీగా పెరుగుతాయని పేర్కొన్నారు. ఇది దేశ జీడీపీలో 25-30 శాతం పెరుగుదలను సూచిస్తుంది.

# ప్రపంచంలోని అంధులందరికీ అక్షర జ్ఞానాన్ని ప్రసాదించిన శాస్త్రీయ వాది, మేధావి లూయిస్ బ్రెయిలీ

-నేడు ఆయన జయంతి మరియు ప్రపంచ బ్రెయిలీ దినోత్సవం



ప్రపంచంలోని అంధులందరికీ అక్షర జ్ఞానాన్ని ప్రసాదించిన శాస్త్రీయ వాది, మేధావి లూయిస్ బ్రెయిలీ... ఆయన ఫ్రాన్స్ దేశంలో పారిస్ నగరానికి 20 మైళ్ళ దూరంలోనున్న మారుమూలలో నున్నటువంటి రాన క్రూవె గ్రామంలో మౌనిక్ సైమన్ దంపతులకు జనవరి 4, 1809లో జన్మించారు. దారిద్ర్య రేఖకు మైళ్ళ దూరంలోనున్న నిరుపేద కుటుంబం, మౌనిక్ సైమన్ దంపతులకు ముగ్గురు సంతానంలో చివరి వాడే లూయిస్ బ్రెయిలీ. మౌనిక్ సైమన్ దంపతులు వృత్తిరీత్యా చర్మకారులు. లెదర్ ఉపయోగించి జీన్లు, రకాల సామాగ్రి తయారుచేసి చుట్టుపక్క ఊళ్లల్లో అమ్ముకుంటూ పోషణ సాగించేవారు. లూయిస్ బ్రెయిలీ చాలా చురుకైనవాడు. మూడు సంవత్సరాల వయసున్నప్పుడే వాళ్ళ అన్న పుస్తకాలు చదివేవాడు. తన తండ్రితో ఒక రోజు గుర్రపు జీన్లు తయారుచేసుకునే వాళ్ళ షాపుకు వెళ్ళాడు. అక్కడున్న పదునైన చువ్వ, కత్తులతో తండ్రిని అనుకరిస్తున్నాడు. తండ్రి కూడా పెద్దగా పట్టించుకోలేదు. కానీ ఈసారి మాత్రం పదునైన కత్తి నాన్నను అనుకరిస్తూ ఉన్న క్రమంలోనే ఎగిరి వచ్చి ఒక కంటిలో గుచ్చుకుంది. స్థానిక హాస్పిటల్‌లో వైద్యునికి తల్లిదండ్రులు చూపించారు. బీదరికం కారణంగా మంచి వైద్యం అందిచ లేకపోవడంతో కంటిచూపు మొత్తం పోయింది. మొదట ప్రమాదానికి గురైన కన్ను కొంత కాలానికే ఇన్‌ఫెక్షన్ అయి రెండవ కంటిచూపు తన 5వ ఏట పూర్తిగా కోల్పోయి అంధత్వానికి దారితీసింది. అందరిలాగానే తన కొడుకు చదువుకోవాలనే ఆశయంతో మౌనిక్ సైమన్ దంపతులు లూయిస్ బ్రెయిలిని అక్క అన్నతో పాటుగా వారి గ్రామంలో నున్న పాఠశాలకు పంపించారు. ఆ పాఠశాలలో బ్రెయిలీ కనబరిచిన అద్భుత ప్రతిభను గమనించిన తన తండ్రి చెక్కపై మేకుల అక్షరాల రూపంలో బిగించి వాటిని తాకడం ద్వారా బ్రెయిలీకి అక్షర జ్ఞానం కలిగించాడు. చదువుకోవాలనే పట్టుదలను తన తెలివితేటల్ని చూసి ఉపాధ్యాయులే ఆశ్చర్యానికి గురయ్యేవారు. ప్రపంచంలో మొదటగా 1784లో వాలంటీన్ హవే చేత ప్రారంభం అయిన అంధుల పాఠశాలలో పుస్తకాలు అన్నీ కాగితంపై మేకులతో ఉబ్బెత్తుగా చేసి అంధులు తడిమడం ద్వారా గుర్తుపట్టేట్లు చేసి విద్యాబోధన చేసేవారు. ఈ పుస్తకాలు పెద్దగా బరువుగా ఖరీదైనవిగా ఉండడంవల్ల వీటి ద్వారా విద్యాభ్యాసం సాధ్యపడేది కాదు. దీనితో సంతృప్తి చెందనటువంటి లూయిస్ బ్రెయిలి 1821లో చార్లెస్ బార్ బెరియన్ అను సైన్యాధికారి రూపొందించినటువంటి పాఠశాలలో రహస్య డీకోడ్ భాష ద్వారా సైనికులకు 12 చుక్కలతో మాత్రమే శిక్షణను ఇచ్చేవాడు. బార్ బెరియన్ పాఠశాలలో చేరి 12 చుక్కల లిపితో కొంత కాలం చదువుకొనసాగింది. దానితో సంతృప్తి చెందకుండా దానిపై అనేక పరిశోధనలు చేయడం ప్రారంభించాడు. దాదాపు 11 సంవత్సరాల పరిశోధనల అనంతరం 1832లో అభివృద్ధి చెందిన సరళ పద్ధతిలో చుక్కల లిపిని కనుగొన్నాడు. ఈ లిపికి బ్రెయిలి పేరు మీదగానే నామకరణం చేయడం మూలంగా బ్రెయిలీ లిపి అని పేరు వచ్చింది. లూయిస్ బ్రెయిలీ మేధాశక్తికి బహుమతిగా నేషనల్ స్కూల్ ఫర్ ది బ్లైండ్ నందు ప్రొఫెసర్ పోస్టుకు 1833లో ఎంపికయ్యారు. లూయిస్ బ్రెయిలి విద్యార్థులకు హిస్టరి, ఆల్‌జిబ్రా, చరిత్ర పాఠ్యాంశాలు బోధించేవారు. 1831లో 6 చుక్కల లిపిని కనుగొన్నప్పటికి కూడా ప్రశాంతంగా ఉండకుండా నిరంతరం శ్రమిస్తూ 1839లో సున్నితమైన సులభతరమైన డెకాపాయింట్ అను కొత్త పద్ధతిని ఉపయోగించి పేపరుపై రంధ్రాలు సులభంగా చేసే పద్ధతిని కనిపెట్టి బ్రెయిలీ లిపిని అభివృద్ధి పరిచాడు. లూయిస్ మంచి సంగీత విద్వాంసుడు. ఇతను 1834 - 1839 వరకు ఫ్రాన్స్ దేశంలోనున్న చర్చిల్లో సంగీత ప్రదర్శనలు ఇచ్చేవాడు. వాలంటీన్ హాలే చనిపోయిన తర్వాత అనంతరం వచ్చిన అంధుల పాఠశాల ప్రిన్సిపల్‌గా వచ్చినటువంటి డాక్టర్ అలెగ్జాండర్ ఫ్రాన్సిస్, లూయి?సను చరిత్ర పుస్తకాన్ని మొత్తం బ్రెయిలి లిపిలోకి అనువాదం చేసినందుకు తన ఉద్యోగం నుంచి తీసేసాడు.లూయిస్ బ్రెయిలీ కనిపెట్టిన లిపి ప్రస్తుతమున్న కంప్యూటర్ భాషకు వీలుగా రూపొందించబడిందంటేనే లూయిస్ బ్రెయిలీ ముందు చూపు ఎంతో అర్థమవుతుంది. బ్రెయిలీ లిపి కనుగొనబడిన తర్వాత సమాచార రంగంలో అంధులకు విప్లవాత్మకమైన మార్పు వచ్చింది. లూయిస్ బ్రెయిలీ చనిపోయిన తర్వాత ఆయన గొప్పతనాన్ని గుర్తించిన ప్రపంచ దేశాలు తన పేరు మీద పోస్టల్ స్టాంపులు, కరెన్సీ విద్యా సంస్థలకు, పట్టణాలకు పేర్లను పెట్టుకుంటున్నాయి. మన దేశంలో రెండు రూపాయల కాయిన్‌ను, యుఎ?సఎ ఒక డాలరును, ఫ్రాన్స్, జర్మనీ ప్రపంచ వ్యాపితంగా చెల్లుబాటయ్యే పోస్టల్ స్టాంపును విడుదల చేసింది. మానసిక సామర్థ్యానికి వైకల్యం అడ్డుకాదని ఆత్మవిశ్వాసం ఉంటే ఏదైనా సాధించవచ్చునని అంధుడై అంధుల కోసం ప్రస్తుతం ఉన్న కంప్యూటర్ పరిజ్ఞానానికి అనుకూలంగా చిన్ననాటి నుంచి అనారోగ్యం సమస్యలతో బాధపడుతున్న లూయి?సను ట్యుబరిక్యులోస్ అను మహమ్మారి వ్యాధి పట్టిపీడించడంతో 1852లో తన సొంత గ్రామం అయిన క్రూవెలో ప్రాణాలు విడిచాడు. లూయిస్ బ్రెయిలీ చనిపోయిన రెండు సంవత్సరాల అనంతరం లిపి ప్రాచుర్యంలోకి వచ్చింది. యూరోపలో 1873 అనంతరం లిపి విస్తరించింది

## కస్తూర్బా గాంధీ ఉద్యోగులను చర్చలకు పిలువాలి : బీవీ రాఘవులు




సంగారెడ్డి : రాజకీయ స్వార్థం కోసమే జమిలి ఎన్నికల కోసం బీజేపీ ప్రయత్నిస్తున్నదని సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులువిమర్శించారు. సంగారెడ్డి సీపీఎం పార్టీ కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఢిల్లీ ఎన్నికల్లో ప్రయోజనం కోసమే ఒకే దేశం, ఒకే ఎన్నికని బీజేపీ కుట్రలు పన్నుతున్నది. పార్లమెంట్‌లో జమిలి బిల్లు పాస్ కాదని విషయం తెలిసినా హైలెట్ కావడం కోసమే బీజేపీ అబద్ధాలు ప్రచారం చేస్తున్నదని మండిపడ్డారు. రాష్ట్రంలో మంత్రులు కస్తూర్బా ఉద్యోగుల సమ్మెను విచ్ఛిన్నం చేయాలని చూస్తున్నారని ఆరోపించారు.పంజాబ్‌లో గత 39 రోజులుగా రైతులు ఉద్యమం చేస్తున్నారు. దలేవాల్ అనే రైతు నాయకుడు హాస్పిటల్‌లో నిరాహార దీక్ష చేస్తున్నారు . అయినా కేంద్ర ప్రభుత్వం రైతుల ఆందోళనలపై స్పందించకపోవడం దారుణమన్నారు. కస్తూర్బా గాంధీ ఉద్యోగులు( గత 25 రోజులుగా ఆందోళన చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే వారి డిమాండ్‌లపై దృష్టి సారించాలి. ఉద్యోగులను చర్చలకి పిలిచి ప్రభుత్వం మాట్లాడాలని సూచించారు.

## ఉత్తమ ఫలితాల సాధనకు ప్రత్యేక కార్యాచరణ

- 10వ తరగతి విద్యార్థులకు ప్రతిరోజు ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు
- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి,రాబోయే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో మన జిల్లా విద్యార్థులు ఉత్తమమైన ఫలితాల సాధించేందుకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో పదో తరగతి విద్యార్థుల కోసం రూపొందించిన ప్రత్యేక కార్యాచరణను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆవిష్కరించా రు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ రాబోయే మార్చి నెలలో జరిగే పదవ తరగతి పరీక్షల కోసం ఇప్పటినుండి ప్రణాళిక ప్రకారం విద్యార్థుల స్థాయిని పెంచి వారి సామర్థ్యా ల ప్రకారం మంచి ఫలితాలు సాధించేలా చర్యలు తీసుకోవా లని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రతిరోజు ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, పిల్లలకు స్నాక్స్ కూడా ఇవ్వడం జరుగుతుందని, విద్యార్థులకు ప్రతిరోజు నిర్దేశించిన కార్యచరణ ప్రకారం సబ్జెక్టుల్లోని పాఠ్యాంశాల వారీగా పరీక్షలు నిర్వహించాలని, ప్రతి పదవ తరగతి విద్యార్థి పాఠశాలకు వచ్చే విధంగా చూసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఉన్నత పాఠశాలలోనే హెడ్ మాస్టర్ ప్రతి సబ్జెక్టు ఉపాధ్యాయులు పిల్లలను దత్తత తీసుకొని పదవ తరగతి పరీక్షలకు ప్రిపేర్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి, జిల్లా సమగ్ర శిక్ష సమన్వయకర్త పిఎం షేక్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాల్సిందే : ఎమ్మెల్సీ కవిత



హైదరాబాద్ : ఎటువంటి లోటుపాట్లు లేకుండా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాల్సిందే అని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని కవిత గుర్తు చేశారు. ఇందిరా పార్క్ వద్ద తలపెట్టిన బీసీ మహాసభలో కవిత పాల్గొని ప్రసంగించారు.జనగణనలో భాగంగా కులగణన చేయాలని బీజేపీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. తెలంగాణ జాగృతి ఉద్యమం చేయడం, హైకోర్టు మొట్టికాయలు వేసేంత వరకు రేవంత్ ప్రభుత్వం డెడికేటెడ్ కమిషన్ వేయలేదు. బీసీల లెక్కలు ఒక కమిషన్ తీస్తుంటే? మరో కమిషన్ నివేదిక ఇస్తుంది. ఇలా చేస్తే కోర్టుల్లో నిలబడుతుందా..? బీసీల గురించి ఎందుకు మాట్లాడుతున్నావంటూ కాంగ్రెస్ నాయకులు నన్ను ప్రశ్నిస్తున్నారు. సందర్భం వచ్చింది కాబట్టి మాట్లాడుతున్నా? ఎన్నికలు పూర్తయ్యాక ఎందుకు మాట్లాడలేదని మళ్లీ కాంగ్రెస్ నాయకులే అంటారు. ఎటువంటి లోటుపాట్లు లేకుండా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాల్సిందే. 42 శాతం రిజర్వేషన్ల హామీ ఇచ్చారు కాబట్టి కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాల్సిందే. లేదంటే బీసీల జనాభా ఎంత ఉంటే అంత వాటా ఇచ్చి ఎన్నికల్లోకి వెళ్లాలి. దొంగ లెక్కలు, కాకిలెక్కలు కాకుండా వాస్తవ లెక్కలు తీయాలి అని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు.మన ఉద్యమాల వల్లే సావిత్రీబాయి పూలే జయంతిని అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. మన ఉద్యమాలతో జంగుపట్టిన ప్రభుత్వ రథచక్రాలు కదులుతున్నాయి. బీసీలకు మంచి రోజులు వస్తాయి. కులం ఆధారంగా రాజ్యాంగ నిర్మాతలు కొన్ని రక్షణలు కల్పించారు. అంబేద్కర్ కృషి చేయకుంటే ఎస్సీ, ఎస్టీలకు ఎటువంటి ఫలాలు దక్కకపోతుండేది. అదే సమయంలో బీసీ కులాలను రాజ్యాంగంలో రక్షణ కల్పించాల్సింది. ఆనాడే బీసీలకు రాజ్యాంగపరమైన రక్షణ కల్పించి ఉంటే అభివృద్ధిలో భారతదేశం అమెరికాను దాటేసేది అని కవిత పేర్కొన్నారు.

## ఫూలే దంపతులకు భారతరత్న ఇవ్వాలి : ఎమ్మెల్సీ మధుసూదనాచారి

హైదరాబాద్ : తెలంగాణ భవన్‌లో సంఘ సంస్కర్త సావిత్రి బాయి పూలే జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో శాసనమండలిలో ప్రతిపక్ష నేత ఎమ్మెల్సీ మధుసూదనాచారి, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, తుల ఉమతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.మహిళా విద్య కోసం సావిత్రి బాయి ఎంతో కృషి చేశారు. ఎన్నో నిర్బంధాల మధ్య మహిళలకు విద్య అందించాలని సావిత్రి బాయి తపించి సొంత వనరులతో విద్యాలయాలు స్థాపించారు. ఆధునిక భారత తొలి మహిళా టీచర్‌గా అవతరించారు. పూలే దంపతుల స్ఫూర్తితో కేసీఆర్ రాష్ట్రంలో వందలాది గురుకులాలను స్థాపించారు. ప్రతికూలతలను ఎదిరించి బడుగు బలహీన వర్గాలకు విద్య నందించిన పూలే దంపతులను ఆదర్శంగా తీసుకుని వారి స్ఫూర్తితో పని చేయాలి. ఫూలే దంపతులకు భారతరత్న ఇచ్చి



గౌరవించుకోవాలి. అదే వారికిచ్చే సముచిత గౌరవం. దేశం అన్ని రంగాల్లో బాగుపడాలంటే చదువే ముఖ్యమైన ఆయుధం.దేశంలో అట్టడుగు వర్గాలకు విద్యావకాశాలకు నాంది పలికింది పూలే దంపతులే. రిజర్వేషన్ల కోసం, సామాజిక న్యాయం కోసం, మహిళలకు విద్యావకాశాల కోసం విశేషంగా కృషి చేశారు. తొలి మహిళా టీచర్‌గా బాలికల విద్యాభివృద్ధి కోసం సావిత్రి బాయి ఎంతో కృషి చేశారు. కేంద్రంలో ఓబీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలి. బీసీ గణన దేశవ్యాప్తంగా చేపట్టాలి. రాష్ట్రంలో బీసీలకు నాలుగు మంత్రి పదవులివ్వాలి.మా లాంటి మహిళలం రాజకీయాల్లో రాణిస్తున్నామంటే సావిత్రి బాయి స్ఫూర్తే కారణం. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ల కోసం పోరాడిన యోధురాలు సావిత్రి బాయి. కాంగ్రెస్ ప్రకటించిన బీసీ డిక్లరేషన్ అమలు చేయాలి.

# ఆ మూడింటిపైనే ఆశలు

విజయవాడ,జనవరి 3,రాష్ట్ర విభజన జరిగి 2014 తర్వాత ముఖ్యమంత్రి అయిన తర్వాత నుంచి కేవలం మూడు అంశాలనే ఎక్కువగా ప్రస్తావిస్తున్నారు. నాడు ఐదేళ్లలో ఆ మూడు పనులు పూర్తి చేయలేకపోయారు. అందులో ఒకటి రాజధాని అమరావతి. రెండోది పోలవరం. మూడోది నదుల అనుసంధానం. ఇప్పుడు 2024లోనూ అవే సబ్జెక్టులు ఏపీ చుట్టూ తిరుగుతున్నాయి. కాదు.. కాదు.. చంద్రబాబు వాటిని ఏమాత్రం మర్చిపోలేదు. వాటి వెనక పడుతున్నారు. ఆ మూడింటి గురించే ఎక్కువగా ప్రస్తావిస్తుంటారు. ? వేదిక ఎక్కడయినా... ఏ సభలో ఆయన ప్రసంగించినా... అది వేదిక ఎక్కడయినా.. ఏపీలోనైనా.. విదేశాల్లోనైనా ఈ మూడు అంశాలు ప్రస్తావనకు రాకుండా ఆగవు. అయితే ఈసారి మాత్రం అమరావతిపై కొంత అడుగులు వేస్తున్నట్లే కనిపిస్తుంది. ఎక్కడ పట్టినా ఆయన అమరావతి గురించి మాత్రమే ప్రస్తావిస్తున్నారు. రాజధాని నిర్మాణం పూర్తయితే సంపద దానంతట అదే పెరుగుతుందని ఆయన భావిస్తున్నారు. కానీ మళ్లీ హైకోర్టు, అసెంబ్లీ భవనాల నిర్మాణాలను చేపడుతున్నారు. అలాగే రహదారుల నిర్మాణం కూడా పూర్తి కావాలని సంకల్పించారు. ఈ నెలలోనే పనులను ప్రారంభించేందుకు సిద్ధమవుతారు. ప్రతిష్టాత్మకమైన సంస్థలను అమరావతికి తెచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. అక్కడే ఆయన ఐదు ఎకరాలను కొనుగోలు చేసి ఇంటి నిర్మాణం చేపడతానని ప్రకటించి ఇక్కడి భూములకు హైప్ తెచ్చే ప్రయత్నంచేశారు.. ఇక పోలవరం పనులను కూడా ఈ నెలలోనే ప్రారంభించాలని రెడీ అవుతున్నారు. ఇటీవల పోలవరం ప్రాజెక్టును సందర్శించి సమీక్ష చేసిన అనంతరం ఆయన జనవరి నెల నుంచి పనులు ప్రారంభించాలని అధికారులకు టైం బౌండ్ కార్యక్రమాన్ని కూడా నిర్దేశించారు. పోలవరం నిర్మాణ పనులను ఈసారైనా పూర్తిచేయగలరా? అన్న అనుమానం టీడీపీ నేతల్లోనే వ్యక్తమవుతుంది. ఎందుకంటే భారీ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి కావాలంటే కేంద్ర ప్రభుత్వం నుంచి పూర్తిస్థాయిలో సహకారం కావాల్సి ఉంటుంది. నిర్వాసితులకు పరిహారం, పునరావాసం వంటివి కల్పించాల్సి ఉంటుంది. వీటన్నింటినీ అధిగమించుకుని ఈ టర్మ్ లో దానిని పూర్తిచేయగలిగితేనే చంద్రబాబుకు రాజకీయంగా ఇబ్బందులుండవు మరోవైపు నదుల అనుసంధానం గురించి కూడా పదే పదే ప్రస్తావిస్తుంటారు. గోదావరి నది నీటిని రాష్ట్ర మంతటా నింపి ఆయకట్టు పెంచాలన్నది ఆయన ఆకాంక్ష. దానికి జలహారతి అని పేరు పెట్టారు. మరి దీనిని ప్రారంభించాలంటే వేల కోట్ల రూపాయల నిధులు అవసమవుతాయి. ప్రాజెక్టుల నిర్మాణం,నిర్వహణ ప్రయివేటు సంస్థలకు అప్పగించాలనుకుంటున్నారన్న విమర్శలు కూడా ఆయన లెక్కచేయడం లేదు. తాను అనుకున్నదే చేస్తానని చెబుతున్నారు. ఈ మూడు అంశాలకు సంబంధించి వేల కోట్ల రూపాయలు వెచ్చించేందుకు సిద్ధమయిన చంద్రబాబు సూపర్ సిక్స్ హామీల అమలుకు వచ్చేసరికి మాత్రం బీదపలుకులు పలుకుతుండటంపై ప్రజల్లో ఒకరకమైన అసంతృప్తి నెలకొంది. కానీ చంద్రబాబు మాత్రం ఈ మూడు అంశాలనే ముందుకు తెస్తూ ఆ విధంగా ముందుకు వెళుతున్నారన్నమాటమంత్రులకు క్లాస్అదే సయమంలో కేబినెట్ లో అధికారిక చర్చముగిసిన తర్వాత ప్రత్యేకంగా చంద్రబాబు నాయుడు మంత్రులతో సమావేశమయ్యారు. అయితే ఈ సందర్భంగా మంత్రులకు క్లాస్ పీకినట్లు తెలిసింది. ఆరు నెలలు కావస్తున్నప్పటికీ ఇంకా పనితీరు మెరుగుపర్చుకోక పోవడంపై ఒకింత అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. సీనియర్లను పక్కన పెట్టి జూనియర్లయినా పార్టీకి, ఇటు ప్రభుత్వానికి ఉపయోగపడతారని భావించి కేబినెట్ లో చోటు కల్పిస్తే కనీస బాధ్యతలేకుండా వ్యవహరించడమేంటని ప్రశ్నించినట్లు తెలిసింది. కొందరి పేర్లు పెట్టి మరీ ఇలాగయితే తాను తీవ్రమైన నిర్ణయాలను తీసుకోవాల్సి ఉంటుందని, ఎప్పటికప్పుడు తప్పులు కౌంట్ అవుతున్నాయని కూడా చంద్రబాబు హెచ్చరించినట్లు సమాచారం.

# ఉత్తరాంధ్రపై జనసేనాని గురి

విశాఖపట్టణం, జనవరి 3, ఉత్తరాంధ్రలో ఏజెన్సీ ప్రాంతం.. ఆ పార్టీకి కంచుకోట. ఎన్నికలు ఏవైనా.. అభ్యర్థి బరిలో ఉంటే చాలు.. గెలుపు వాళ్ల ముంగిట్లో ఉంటుందంటే అతిశయోక్తి కాదేమో. ఇక్కడ వరకూ ఓకే. గత ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిచినా.. ఆ నేతకు. ఆనందం లేదట. పార్టీ నాయకులతో పాటు శ్రేణుల నుంచి సపోర్టు లేక ఇబ్బంది పడుతున్నారట. దీంతో ఇప్పుడు సీన్ అంతా.. ఎమ్మెల్యే వర్సెస్ మాజీ ఎమ్మెల్యేగా మారిపోయిందనే టాక్ నడుస్తోంది. ఇంత గెలిచినా.. రచ్చ గెలవలేక పోతున్న ఆ ఎమ్మెల్యే ఎవరు.. ఎందుకు వివాదాల్లో చిక్కుకున్నారు. వాచ్ దిస్ స్టోరీ..ఉత్తరాంధ్రలో.. ముఖ్యంగా ఉమ్మడి విశాఖ జిల్లా ఏజెన్సీ ప్రాంతంలో పాడేరు నియోజకవర్గం కీలకమైంది. ఆ ప్రాంతాన్ని వైసీపీ.. తన కంచుకోటలా భావిస్తుందట. 2014 నుంచి 2024 వరకూ జరిగిన ఎన్నికల్లో జగన్ వెంటే ఆ ప్రాంత ఓటర్లు ఉన్నట్లు.. అభ్యర్థుల గెలుపు చూస్తే అర్థం అవుతోంది. ఏజెన్సీ నియోజకవర్గాల్లో ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు ఎవరనేది అనవసరం.. వైసీపీ పార్టీ నుంచి బరిలో నిలిస్తే కచ్చితంగా గెలిచి తీరుతారనే టాక్ ఉంది. అలాంటి గెలుపు సునాయాసంగా ఏజెన్సీ నియోజకవర్గాల్లో వస్తుండగా.. పదేళ్లుగా ప్రతి ఎన్నికల్లోను వైసీపీ నుంచి సీటు దక్కించుకోవడానికి ప్రతి ఒక్కరూ ఆసక్తి చూపిస్తున్నారు. అలాంటి ఏజెన్సీ నియోజకవర్గాల్లోని.. వైసీపీ నాయకుల్లో ఒకరిపై ఒకరికి పడక వర్గ పోరు మొదలైందట.అల్లూరి సీతారామరాజుజిల్లా పాడేరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే వర్సెస్ మాజీ ఎమ్మెల్యేల మధ్యవర్గ పోరు మొదలైందట. 2014, 2019, 2024 ఎన్నికల్లో వరుసగా మూడుసార్లు వైసీపీ నుంచి పోటీ చేసిన అభ్యర్థులు విజయం సాధించడంతో.. ఈ నియోజకవర్గంపై వైసీపీ అధినేత జగన్‌కు ప్రత్యేకమైన అభిమానం ఉందట. 2024 ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా కూటమి గాలి వీచినా.. పాడేరు నియోజకవర్గంలో మాత్రం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మత్స్యరాస విశ్వేశ్వర రాజు.. టీడీపీ అభ్యర్థి గిడ్డి ఈశ్వరిపై ఘనవిజయం సాధించారు.సిట్టింగ్ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మిని కాదని.. మత్స్యరాస విశ్వేశ్వర రాజుని వైసీపీ అభ్యర్థిగా జగన్ ప్రకటించడం.. ఎన్నికల్లో గెలిచి ఎమ్మెల్యే అవ్వడం చకచకా జరిగిపోయాయి. ఇక్కడవరకూ ఓకే . అధికారంలో కూటమి ప్రభుత్వం ఉండటం.. నియోజకవర్గ అభివృద్ధి పనులు జరిగే అవకాశం లేకపోవడం?విశ్వేశ్వర రాజుకు కొంత ఇబ్బందికరంగా మారిందట. నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి జరగడం లేదని ఆరు నెలల నుంచి కూటమికి చెందిన టీడీపీ నాయకులు విమర్శలు చేస్తూ విశ్వేశ్వర రాజును




టార్గెట్ చేస్తున్నట్లు టాక్ నడుస్తోంది.పాడేరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజుకు అధికార పార్టీ నాయకుల నుంచి.. ఏ స్థాయిలో ఇబ్బందులు ఎదురవుతున్నాయో.. అదే స్థాయిలో వైసీపీ నాయకులు నుంచి కూడా వర్గ పోరు మొదలైందట. ప్రస్తుతం పాడేరు ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజును.. అల్లూరు జిల్లా పార్టీ అధ్యక్షుడిగా వైసీపీ అధిష్టానం నియమించింది. మాజీ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మికి.. రాష్ట్ర ఎస్టీ విభాగంలో కీలకపదవితో పాటు ఉమ్మడి విశాఖ జిల్లా సోషల్ మీడియా టాస్క్ ఫోర్స్ టీం సభ్యురాలుగా ప్రకటించింది.ఆ పదవులు కేటాయింపు జరిగిన రోజు నుంచి ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే వర్గాల మధ్య వర్గ పోరు మొదలైనట్లు ప్రచారం జరుగుతుంది. ముఖ్యంగా వైసీపీ పిలుపునిచ్చిన పార్టీ కార్యక్రమాల్లో ఎమ్మెల్యేతో పాటు మాజీ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి వర్గీయులు పాల్గొంటున్నా.. కార్యక్రమాలు పూర్తైన తర్వాత నెగిటివ్ ప్రచారం చేస్తున్నారని ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు.. తన సన్నిహితుల దగ్గర చెప్పుకుంటున్నట్లు సమాచారం.అధికార పార్టీ ఇబ్బందులకు గురి చేస్తుంటే.. ప్రతిపక్షంలో ఉన్నాం కాబట్టి సర్ది చెప్పుకునే అవకాశం ఉంటుంది. కానీ..సొంత పార్టీలోని వైసీపీ నాయకులే.. ఎమ్మెల్యేను టార్గెట్ చేసుకుని సోషల్ మీడియాలో వ్యతిరేక ప్రచారం చేస్తుండడం, వైసీపీ అధిష్టానం నిర్ణయంతో? అసెంబ్లీకి ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు వెళ్లకపోవడం ఇబ్బందికరంగా మారిందట. వైసీపీకి కంచుకోట లాంటి పాడేరు నియోజకవర్గంలో.. రోజురోజుకీ పెరుగుతున్న వర్గ విభేదాలతో ఏం చేయాలో దిక్కుతోచని స్థితిలో ఎమ్మెల్యే ఉన్నట్లు తెలుస్తోంది.తనపై జరుగుతున్న వ్యతిరేక ప్రచారాన్ని వైసీపీ అధ్యక్షుడు జగన్ దృష్టికి విశ్వేశ్వరరాజు తీసుకెళ్లారట. మరోవైపు.. నియోజకవర్గంలోని పార్టీ కార్యకర్తలను.. విశ్వేశ్వర రాజు పట్టించుకోవడంలేదని మాజీ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి కూడా ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. దీంతో కంచుకోట లాంటి నియోజకవర్గంలో ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్యేల మధ్య జరుగుతున్న వర్గపోరును? ఇక్కడితో ఆపివేయాలని జగన్ హెచ్చరించినట్లు సమాచారం.అధికారం కోల్పోయిన ఆరు నెలల్లోనే రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ నుంచి అనేకమంది పార్టీ మారిపోతున్న నేపథ్యంలో పాడేరుపై దృష్టి సారించాలని జగన్ తీవ్రయత్నాలు చేస్తున్నారు. బలమైన నియోజకవర్గంగా ఉన్న పాడేరులో అంతర్గత సమస్యలపై ఫోకస్ చేయకుంటే.. భారీ నష్టం జరిగే అవకాశం ఉందని గమనించిన వైసీపీ అధినేత.. దిద్దుబాటు చర్యలో పడినట్లు తెలుస్తోంది.రాష్ట్రంలో 11 సీట్లకే పరిమితం అయిన నేపథ్యంలో పాడేరు నియోజకవర్గంలోని ఎమ్మెల్యే, నియోజకవర్గంలో ఉన్న క్యాడర్‌ను కాపాడుకోకపోతే భవిష్యత్తులో పార్టీకి మనుగడ కూడా కష్టమనే భావనలో అధిష్టానం ఉందట. ఇప్పటికే జనసేనాని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్.. ఏజెన్సీ నియోజకవర్గాలపై దృష్టి పెట్టిన నేపథ్యంలో వర్గపోరులతో వైసీపీ నాయకులు సతమతం అవుతుంటే.. భవిష్యత్ ఎన్నికల్లో ఏజెన్సీ ప్రాంత నియోజకవర్గాల్లో వైసీపీ పట్టుకోల్పోయే అవకాశం ఉందని రాజకీయ నిపుణులు అంచనా వేస్తున్నారు.

## వాహనాలను దగ్ధం చేసిన ఆకతాయిలు

విజయవాడ ,విజయవాడ పశ్చిమ నియోజకవర్గం కుమ్మరిపాలెం సెంటర్ సమీపంలోని వీధిలో గంజాయి మత్తులో ఆకతాయి ఐదు ద్విచక్ర వాహనాలను, చుట్టుపక్కల గృహాలకు సంబంధించిన ఆరు బయట ఉన్న వస్తువులను తగలబెట్టిన సంఘటన ఆ ప్రాంతంలో కలకలం రేపింది.. ఈ ప్రాంతంలో ప్రతిరోజు గంజాయి మత్తులో యువకులు హంగామ సృష్టిస్తున్నారని, భవానిపురం పోలీసులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న తూతూ మంత్రం చర్యలతో చూసిచూడనట్లు పోతున్నారని, దీనివల్ల ఈ బ్లేడ్ బ్యాచ్ గంజాయి బ్యాచ్ ఒకలు మరింత రెచ్చిపోయి ఏకంగా గృహాలను తగలబెడతానికి కూడా సిద్ధపడటం దారుణమని ఈ సందర్భంగా స్థానికులు వాపోతున్నారు.. కాగా అర్ధరాత్రి యువకుడు వాహనాలకు నిప్పు పెట్టే దృశ్యాలు సీసీ కెమెరాలు నిక్షిప్తం అయ్యాయి.

## కాకినాడ బీచ్ లో భద్రత పెంపు

కాకినాడ,కొత్త సంవత్సరం,సంక్రాంతి నేపథ్యంలో కాకినాడ సముద్ర తీరానికి పెద్దఎత్తున పర్యాటకులు తరలివస్తున్నారని,తీరంలో భద్రతకోసం పోలీసు సిబ్బందిని పెంచుతున్నామని కాకినాడ మెరైన్ పోలీస్ స్టేషన్ సీఐ రామ్మోహన్ రెడ్డి తెలిపారు. కాకినాడ సూర్యారావు పేట వద్ద సముద్రంలో ప్రమాదాల నివారణ చర్యలపై సిబ్బందికి అవగాహన కల్పించారు.సంక్రాంతి సెలవులు అయ్యేవరకు 14 మంది భద్రత సిబ్బంది చర్యల్లో పాల్గొం టారని సీఐ తెలిపారు.

## అర్ధరాత్రి వేళ హోరెత్తిన దెందులూరు

దెందులూరు దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ జన్మదిన వేడుకలు దుగ్గిరాల క్యాంపు కార్యాలయంలో అర్ధరాత్రి నుంచి అభిమానుల భారీ కోలాహలం నడుమ ఘనంగా ప్రారంభమైయింది. భారీ కేరింతలు, బాణా సంచా వెలుగులు మధ్య అట్టహాసంగా సాగిన వందలాది కేక్ కటింగ్ కార్యక్రమాలు జరిగాయి. ప్రతి ఒక్క అభిమానిని ఆప్యాయంగా పలకరిస్తూ కృతజ్ఞతలు తెలిపారు ఎమ్మెల్యే. వేలాదిగా అభిమానులు తరలి వస్తున్న నేపథ్యంలో ఎలాంటి సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ ముందస్తు జాగ్రత్తగా బారికేడ్లు,బందోబస్తు ఏర్పాట్లు చేసారు

# పాపం... నానిలు...

ఏలూరు, జనవరి 3, నాని. ఈ పేరు తెలుగు స్టేట్స్‌లో చాలా ఫేమస్. ఆ పేరున్న నేతలు రాజకీయాల్లో రాణిస్తుండటంలో ఇంకా పాపులర్ అయింది నాని అనే పేరు. నామ్ చోటా హై.. సౌండ్ బడా హై అన్నట్లుగా..గత ఐదేళ్లలో నాని అనే పేరు ఏపీలో ఓ మోత మోగింది. ఏ న్యూస్ చూసినా..ఎవరిని ఎవరు విమర్శించుకున్నా..నాని అనే పేరు లేకుండా ఏపీ రాజకీయం నడవ లేదు.ఇప్పుడు కూడా ఆ ముగ్గురు నేతలు నిత్యం వార్తల్లో ఉంటూనే వస్తున్నారు. 2019 నుంచి 2024 మధ్యలో అయితే ఏపీ పాలిటిక్స్‌లో నానీ అన్న పేరు ఎంత బాగా నలిగిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఏపీ రాజకీయాల్లో నానీలు చాలా మంది ఉన్నా..వారి అసలు పేర్లు వేరే అయినా..ఈజీగా పలికేలా ఉండే నాని అనే పేరు అయితే లైమ్‌లైట్‌లో ఉంటూ వచ్చింది.ముగ్గురు నానీలపై ఏపీ పాలిటిక్స్‌లో ఆసక్తికర చర్చ జరుగుతోంది. గత ఐదేళ్లలో ఓ వెలుగు వెలిగారు ఆ ముగ్గురు నానీలు. వైసీపీ ప్రభుత్వంలో కొడాలి నాని, పేర్నినాని, ఆళ్లనాని ముగ్గురు మంత్రులుగా పనిచేశారు. వీరిలో ఇద్దరు ఉమ్మడి కృష్ణా జిల్లాకు చెందిన నేతలు అయితే మరొకరు పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన ఆళ్లనాని అలియాస్ కాళీ కృష్ణ శ్రీనివాస్. ఇక గుడివాడలో కొడాలి వెంకటేశ్వరరావు అలియాస్ నాని వైసీపీలో ఫైర్ బ్రాండ్‌గా నిలిచారు.సెటైర్లు పంచులు వేస్తూ పేర్ని వెంకటరామయ్య అలియాస్ పేర్నినాని కూడా వైసీపీలో కీలకంగా ఉంటూ సమాచార మంత్రిగా వ్యవహరించారు. ఇలా ఈ ముగ్గురు నానీలు 2019 నుంచి 2022 దాకా మూడేళ్ల పాటు అమాత్యులుగా పనిచేశారు. ఆ తర్వాత ముగ్గురు పదవులు ఊడాయి. దాంతో మాజీమంత్రులు అయ్యారు. 2024 ఎన్నికల్లో వైసీపీ ఘోరంగా ఓటమి పాలు కావడంతో..నానీల పరిస్థితి గమ్మత్తుగా మారింది. ఒక్కొక్కరిది ఒక్కో కష్టం అన్నట్లుగా మారిపోయింది సీన్.ఎన్నికల రిజల్ట్ వచ్చిన వెంటనే కొడాలి నాని ఫుల్ సైలెంట్ అయిపోయారు. ఆయనను వరుస కేసులు చుట్టు ముడుతున్నాయి. కొడాలి నాని అనుచరులు అరెస్ట్ అవుతూ వస్తున్నారు. నాని మీద కూడా అక్కడక్కడ కేసులు నమోదయ్యాయి. విజిలెన్స్ ఎంక్వైరీలు జరుగుతున్నాయి. ఆయనను అరెస్ట్ చేయాలంటూ టీడీపీ క్యాడర్ నుంచి కూటమి ప్రభుత్వం మీద తీవ్ర ప్రెజర్ కొనసాగుతోంది. న్యూఇయర్‌లో కొడాలి నానికి కష్టాలు తప్పవన్న టాక్ వినిపిస్తోంది. ఇక మరో నేత ఆళ్లనాని వైసీపీకి రాజీనామా చేసి టీడీపీ గడప దగ్గర ఉన్నారు. ఆ పార్టీలో చేరేందుకు ఆయన వెయిట్ చేస్తున్నారు. అయితే ఆళ్లనాని సైకిల్ సవారీకి ఏలూరు టీడీపీ లీడర్లు బ్రేకులు వేస్తుండటంతో వెయిటింగ్ లిస్ట్‌లో ఉన్నారు.పేర్నినాని మీడియా ముందుకు వచ్చి వైసీపీకి ఒక బలమైన వాయిస్‌గా ఉంటున్నా ఈ మధ్యే రేషన్ బియ్యం వ్యవహారంలో ఆయన చిక్కుల్లో పడ్డారు. పేర్నినానితో పాటు ఆయన సతీమణి మీద కేసు నమోదు అయింది. పేర్నినాని భార్య పోలీస్ విచారణకు హాజరు కావాల్సి వచ్చింది. ఇంకా నోటీసులు, అరెస్టులు అంటూ హంగామా కంటిన్యూ అవుతోంది. ఇలా ముగ్గురు నానీలకు ఇప్పుడు రాజకీయం అంతా రివర్స్ లో నడుస్తోంది.అలా ముగ్గురు నానిల చుట్టూ వెలుగులన్నీ పోయి చిమ్మ చీకట్లు కమ్ముకున్నట్లు అయింది. కొడాలి నాని అయితే గుడివాడ ముఖం కూడా చూడటం లేదట. అంతేకాదు కొడాలి నాని పాలిటిక్స్‌కు గుడ్‌బై చెప్పి తన సోదరుడి కుమారుడ్ని రాజకీయ వారసుడిగా ప్రకటిస్తారని కూడా ప్రచారం జరుగుతోంది. పేర్నినాని కూడా బాగా డీలా పడిపోతున్నారు.

# ఎర్రచందనం దొంగల ఆటకట్టించిన పోలీసులు

తిరుపతి, జనవరి 3, పుష్ప సినిమా ఫీవర్ ఏమో కానీ, ఇటీవల పుష్పాల ఆట కట్టించేందుకు పోలీసులు మాత్రం, సినిమాలోని పోలీస్ ఆఫీసర్ పాత్ర షేకావత్ కంటే వేగంగా పావులు కదుపుతున్నారు. దీనితో పుష్పలు ఇట్టే పోలీసులకు చిక్కుతున్నారని చెప్పవచ్చు. శ్రీ శ్రీనివాసుడు వెలసిన తిరుమల నుండి ఎర్రచందనం దుంగలను రవాణా చేస్తూ, పలువురు స్మగ్లర్లు టీటీడీ విజిలెన్స్ అధికారులకు గురువారం పట్టుబడ్డారు.శేషాచలం అడవుల్లో నుండి ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తున్న ముఠాను అటవీ శాఖ, టీటీడీ విజిలెన్స్ అధికారులు మాటు వేసి పట్టుకున్నారు. తిరుమల నుండి ఎర్రచందనం అక్రమ రవాణా సాగుతుందని టీటీడీ విజిలెన్స్ అధికారులకు సమాచారం అందింది. దీనితో పక్కా ప్రణాళిక రచించి అటవీ అధికారులు, స్మగ్లర్ల ఆట కట్టించారు.కారులో అక్రమంగా ఎర్రచందనం రవాణా అవుతున్నట్లు సమాచారం అందుకొని, వాహన తనిఖీల నిమిత్తం కారును శిలా తోరణము సమీపంలో నిలిపివేశారు. కారును తనిఖీ చేయగా, వెనుక సీటులో గ్రేడ్-ఏ కు చెందిన ఎర్రచందనం దుంగలు పోలీసులకు కారులో కంటపడ్డాయి. ఓవైపు తనిఖీలు జరుగుతుండగా, మరోవైపు కారు డ్రైవర్ తప్పించుకునే ప్రయత్నం చేశాడు.గమనించిన సిబ్బంది వెంటనే అతడిని అదుపులోకి తీసుకున్నారు. ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకొని, కారును సీజ్ చేసినట్లు అటవీశాఖ అధికారులు తెలిపారు. పవిత్రమైన తిరుమల నుండి ఎర్రచందనం అక్రమ రవాణా సాగుతున్నట్లు సమాచారం అందుకున్న అధికారులు పక్కా ప్రణాళికతో స్మగ్లర్ల ఆట కట్టించారు. అయితే స్వాధీనం చేసుకున్న ఎర్రచందనం దుంగల విలువ తెలియాల్సి ఉంది

# అనకాపల్లి, ఆనందపురం రోడ్లకు లైన్ క్లియర్

విశాఖపట్టణం, జనవరి 3, వైజాగ్ వాసులకు కేంద్రం గుడ్ న్యూస్ చెప్పింది. ఎన్నో ఏళ్లుగా వైజాగ్ వాసుల ఎదురు చూపులకు నేటి ప్రకటనతో తెరపడింది. విశాఖపట్నం జిల్లాలోని ఔఊ-516అలో అనకాపల్లి ? ఆనందపురం ఔఊ-16 కారిడార్‌ను షీలానగర్ జంక్షన్‌కు కలుపుతూ రహదారిని అభివృద్ధి చేసేందుకు కేంద్రం నిర్ణయించింది. ఈ మేరకు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి ప్రకటన విడుదల చేశారు.విశాఖపట్నం జిల్లాలోని ఔఊ-516అలో అనకాపల్లి ? ఆనందపురం ఔఊ-16 కారిడార్ ఉంది. ఈ రహదారిలో నిరంతరం వాహనాల రద్దీ అధికంగా ఉంటుంది. అయితే దగ్గరలోని షీలానగర్ జంక్షన్‌కు 6 లైన్ల రహదారిని విస్తృత పరచాలని ఎప్పటి నుండో డిమాండ్ వినిపిస్తోంది. ఈ రహదారిని అభివృద్ధి పరచడం ద్వార, వైజాగ్ పోర్టుకు వెళ్లే వాహనాలు అతి త్వరగా తమ గమ్యానికి చేరుకుంటాయి. ఈ విషయాన్ని ఏపీ ప్రభుత్వం, కేంద్రం దృష్టికి తీసుకెళ్లింది. దీనితో తాజాగా కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి ప్రకటన జారీ చేశారు.విశాఖపట్నం పరిధిలోని అనకాపల్లి ? ఆనందపురం ఔఊ-16 కారిడార్‌ను షీలానగర్ జంక్షన్‌కు కలుపుతూ 6 లైన్ల హైవే నిర్మాణం కోసం ?963.93 కోట్లు మంజూరు చేసినట్లు మంత్రి తెలిపారు. 12.66 కి.మీ విస్తరించి ఉన్న ఈ ప్రాజెక్ట్ సబ్బవరం గ్రామానికి తూర్పు వైపున ప్రారంభమై షీలానగర్ జంక్షన్‌లోని ప్రస్తుత పోర్టు రోడ్డులో గెయిల్ కార్యాలయం దగ్గర ముగుస్తుందన్నారు. ఈ రహదారి అభివృద్ధి చేయడం ద్వార, ట్రాఫిక్ అంతరాయాలను అధిగమించడం సాధ్యమవుతుందన్నారు. షీలానగర్ ? ఆనందపురం ట్రాఫిక్‌ను వేరు చేయడం ద్వారా విశాఖపట్నం పోర్టుకు కనెక్టివిటీ గణనీయంగా పెంచుతుందని గడ్కరి అన్నారు.ఈ ప్రకటనపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రి గడ్కరికి కృతజ్ఞతలు తెలిపారు. పీఎం నరేంద్ర మోడీ, సీఎం చంద్రబాబుల దూరదృష్టితో కూడిన నాయకత్వంలో, ఏపీలో మౌలిక సదుపాయాల అభివృద్ధి జరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వ హయాంలో ఏపీ విశేషమైన పురోగతిని సాధిస్తోందని పవన్ అభిప్రాయపడ్డారు. తాజాగా రహదారిని విస్తరించడం ద్వార, వైజాగ్ వాసుల కల నెరవేరిందని పవన్ ట్వీట్ చేశారు.

# అమరావతి మెట్రో రోడ్ మ్యాప్ రెడీ

విజయవాడ, జనవరి 3, విజయవాడ- అమరావతి మెట్రో రైల్ ప్రాజెక్టుకు సంబంధించి.. మెట్రో స్టేషన్ల స్థలాలను ఆంధ్రప్రదేశ్ మెట్రో రైల్ కార్పొరేషన్ లిమిటెడ్.. ఖరారు చేసింది. ఫేజ్-1 కింద మొత్తం 38.4 కిలోమీటర్ల మేర మెట్రో అందుబాటులోకి రానుంది. కారిడార్- 1ఏలో గన్నవరం నుంచి పీఎన్‌బీఎస్ ఉంటుంది. దీంట్లో 22 స్టేషన్లు ఉండనున్నాయి. కారిడార్-2 బీలో పెనమలూరు నుంచి పీఎన్‌బీఎస్ వరకు 11 స్టేషన్లు ఉండనున్నాయి.కారిడార్- 1ఏ గన్నవరం నుండి పీఎన్‌బీఎస్ వరకు ఉంటుంది. దీంట్లో గన్నవరం బస్టాండ్, యోగాశ్రమం, విమానాశ్రయం, కేసరపల్లె, వేల్పూరు, గూడవలి, శ్రీ చైతన్య కళాశాల, నిడమనూరు రైల్వేస్టేషన్, ఎనికెపాడు, ఎంబిటి సెంటర్, ప్రసాదంపాడు, రామవరప్పాడు రింగ్, గుణదల, పడవలరేవు, సీతారామపురం ఎస్.సి. బీసెంట్ రోడ్, రైల్వే స్టేషన్ తూర్పు, రైల్వే స్టేషన్ సౌత్ స్టేషన్లు ఉండనున్నాయికారిడార్-2 బీ పీఎన్‌బీఎస్ నుండి పెనమలూరు వరకు ఉంటుంది. దీంట్లో పీఎన్‌బీఎస్, విక్టోరియా జూబ్లీ మ్యూజియం, మున్సిపల్ స్టేడియం, టిక్కిల్ రోడ్, బెంజ్ సర్కిల్, ఆటో నగర్, అశోక్ నగర్, కృష్ణ నగర్, కానూరు సెంటర్, తాడిగడప, పోరంకితో సహా 11 స్టేషన్లు ఉన్నాయి. విజయవాడ మెట్రో రైల్ ప్రాజెక్టుకు సంబంధించి మొదటి దశ డీపీఆర్‌ను ప్రభుత్వం ఇటీవల ఆమోదించింది.మొదటి దశలో.. 1ఏ కారిడార్‌లో భాగంగా.. గన్నవరం నుంచి పండిట్ నెహ్రూ బస్టాండ్ వరకు నిర్మాణం చేపట్టనున్నారు. 1బీలో భాగంగా.. పండిట్ నెహ్రూ బస్టాండ్ నుంచి పెనమలూరు వరకు నిర్మాణం చేపట్టనున్నారు. మొత్తం దూరం 38.40 కిలోమీటర్లు ఉంటుంది. దీనికి అంచనా వ్యయం రూ.11,009 కోట్లు ఉంది. ఇందులో భూసేకరణ ఖర్చు రూ.1,152 కోట్లు. ఈ మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరించనుంది. రెండో దశలో పండిట్ నెహ్రూ బస్టాండ్ నుంచి అమరావతి.. రిజర్వాయర్ స్టేషన్ వరకు నిర్మాణం చేపట్టనున్నారు. మొత్తం దూరం 27.75 కిలోమీటర్లు ఉంటుంది.అమరావతి మెట్రో రైల్ కార్పొరేషన్‌ను ట్రాక్‌లో పెట్టేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. 2024-25 వార్షిక బడ్జెట్‌లో ఆ సంస్థకు రూ.50 కోట్లు కేటాయించింది. భూ సేకరణ పనులకు ఈ నిధులు వినియోగించనున్నారు. కూటమి ప్రభుత్వం విజయవాడ, విశాఖలో మెట్రో రైల్ ప్రాజెక్టులకు అయ్యే మొత్తం ఖర్చును దశల వారీగా కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతోంది. చంద్రబాబు ప్రధాని మోదీకి లేఖ రాసి మెట్రో ప్రాజెక్టులకు సహకరించాలని కోరారు.

## ఫుట్ బాల్ టీమ్ ఆటగాళ్లకు జెర్సీలు బహూకరణ.. న్యాయవాది కె. ఇర్షాద్ అహ్మద్..



విభారె న్యూస్ జనవరి 03 ఎమ్మిగనూరు..శ్రీ నీలకంఠ స్వామి రథోత్సవం సందర్భంగా ప్రతి ఏటా ఎమ్మిగనూరు పట్టణంలో రాష్ట్రస్థాయి ఫుట్బాల్ పోటీలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది.ఇందులో భాగంగానే ఎమ్మిగనూరు పట్టణంలో నిర్వహించబోయే రాష్ట్రస్థాయి ఫుట్ బాల్ పోటీలలో పాల్గొనబోయే ఎమ్మిగనూరు ఫుట్బాల్ టీం లలో ఒకటైన సి టీమ్ కు దివంగత కే .సుల్తాన్ సాహెబ్ (రిటైర్డ్ ఎంఈఓ) జ్ఞాపకార్థం సుల్తాన్ సాహెబ్ కుమారులు న్యాయవాది కె. ఇర్షాద్ అహ్మద్, కె.జమీల్ అహ్మద్, రిపోర్టర్ కె .ఫయాజ్ అహ్మద్ లు ఫుట్బాల్ ఆటగాళ్లకు జెర్సీలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు ఫుట్బాల్ కోచ్ మరియు ఎ? .ఎఫ్.సి. ప్రెసిడెంట్ అయిన కె.మాబు సాబ్,పి. డి.లు అబ్దుల్ లతీఫ్,శ్రీనివాసులు, కానిస్టేబుల్ లు భుచంద్ర , న్యాయవాదులు ఎం. కె.గురు రాజరావు, రఘురాం,ఓ.నారాయణ,రామకృష్ణ నాయుడు,ఉపాధ్యాయులు కె.ఎం.నాగేంద్ర కుమార్,నాగరజు , షేక్ ఈసా, ఎమ్మిగనూరు సీనియర్ ఫుట్ బాల్ ఆటగాళ్ళు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా కె. ఇర్షాద్ అహ్మద్ మాట్లాడుతూ సుల్తాన్ సాహెబ్ భౌతికంగా మన మధ్య లేకపోయినా మానసికంగా మన మధ్య ఉన్నారనే భావనతో రాబోయే రోజులలో ఎమ్మిగనూరు ఆటగాళ్లకు తమ వంతు సహాయ సహకారాలు కొనసాగిస్తామని పేర్కొనడం జరిగింది.

## అహోబిలంలో ఆసుపత్రి తనిఖీ




విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జనవరి 03- ఆర్లగడ్డ మండలంలోని అహోబిలంలోనిప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా డీపీఎం అంకిరెడ్డి ఆధ్వర్యంలో వైద్య బృందం శుక్రవారం తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని పలు దస్త్రాలు వివరాలు జిల్లా అధికారులుపరిశీలించారు. జిల్లా గణాంక అధికారిణి సుజాత, ప్రోగ్రాం అధికారిణి నాజ్మి, ఎంఐఎస్ శివ, పాల్గొన్నారు. డాక్టర్ అంకిరెడ్డి మాట్లాడుతూ అహోబిలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది సమయపాలన పాటించాలని సూచించారు. ఏదైనా అవకతవకలు జరిగి నట్లు తేలితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పేషెంట్ పై దురుసుగా ప్రవర్తించరాదని ఆయన అన్నారు. ఏదైనా పేషెంట్ కు క్రిటికల్ గా ఉన్న యెడల జనరల్ ఆసుపత్రి కి రెఫర్ చేయాలన్నారు. డాక్టర్ అంకిరెడ్డి కి స్థానిక సిబ్బంది నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## సంతోష్ రెడ్డి మృతదేహం లభ్యం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి కృతజ్ఞతలు

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జనవరి 03-తమిళ నాడు రాష్ట్రం చెన్నై నగరంలోని మేరీనా బీచ్ లో నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఈ నెల 1 వ తేదీన గల్లంతైన విద్యార్థి సాయి సంతోష్ రెడ్డి మృత దేహాన్ని శుక్రవారం ఉదయం 6 గంటల సమయంలో ప్రత్యేక గాలింపు బృందాలు గుర్తించి వారి తల్లిదండ్రులకు అప్పగించారు. సవిత యూనివర్సిటిలో బి ఈ మొదటి సంవత్సరం చదువుతున్న సాయి సంతోష్ రెడ్డి (18)బీఈ మొదటి సంవ త్సరం చదువుతూ నూతన సంవత్సర 2025 జనవరి 1న స్నేహితులతో కలిసి సముద్రం లొకేషన్ను సందర్శిస్తుండగా మెరీనా బీచ్ నీటిలో మునిగిపోయారని మృతుడి తండ్రి వెంగళరెడ్డి, బాబాయ్ పక్కిరెడ్డిలు శుక్రవారం చెప్పారు. మృతదేహాన్ని గుర్తించేందుకు నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రత్యేక చొరవ తీసుకొని తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ దృష్టికి తీసుకెళ్లడంతో సిటీ పోలీసులు (డి6 అన్నా స్క్వేర్ పోలీస్ స్టేషన్) పోలీసులు తమ సామర్థ్యాల మేరకు వెళ్లగా , నేవీ, కోస్ట్ గార్డ్ కూడా పాల్గొని మృత దేహం కనుగొన్నారని వారు వివరించారు. మా బాబు మృతదేహం లభించేందుకు కృషి చేసిన మా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి, తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ లకు వారు కృతజ్ఞతలు తెలిపారు.



## స్టాక్ బోర్డులో విత్తన నిల్వలు వ్రాయండి

### జిల్లా వ్యవసాయ అధికారి వై. వి మురళి కృష్ణ



--ప్రతి యెక్క విత్తన శుద్ధి కేంద్రాల్లో స్టాకు బోర్డు ఏర్పాటు చేసి విత్తన నిల్వలు వ్రాయాలని జిల్లా వ్యవసాయ అధికారి వై. వి మురళి కృష్ణ పేర్కొన్నారు. నాగ వెంకటేశ్వర సీడ్స్. వినాయక ఆగ్రో ఇండస్ట్రీస్ విత్తన శుద్ధి కేంద్రాలను శుక్రవారం జిల్లా వ్యవసాయ అధికారి వై. వి మురళీ కృష్ణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పలు రిజిస్టర్ లు మరియు పత్రాలు, కంపెనీల స్టాక్ లను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ వ్యవసాయ శాఖ ద్వారా అనుమతి పొందిన కంపెనీల ప్రత్తి విత్తనాలు మాత్రమే ప్రాసెసింగ్ చెయ్యాలన్నారు. ప్రతీ గోడౌన్ యందు విత్తన నిల్వల స్టాక్ బోర్డు ఏర్పాటు చేసి ప్రతీ రోజు అప్డేట్ చెయ్యాలన్నారు , కంపెనీల నుండి వచ్చిన ప్రత్తి విత్తనాలు మరియు తిరిగి కంపెనీకి పంపే ప్రత్తి విత్తనాల నిల్వలను కంపెనీ వారిగా రిజిస్టర్ నిర్వహించాలని సూచించారు , ప్రత్తి విత్తన శుద్ధి కేంద్రాల యజమానులు అందరూ ప్రత్తి ప్రాసెసింగ్ చేసిన తర్వాత వచ్చే వ్యర్థ లను ప్లాంట్ ద్వారా శుద్ధి చెయ్యాలని తెలిపారు ,శుద్ధి చేసాకా వెలువడిన నీటిని పంట పొలాలకి వదలారాదని, వదిలిన యెడల విత్తన చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు . ప్రతీ నెలా శుద్ధి చేసిన విత్తన స్టాక్ నిలువల రిపోర్ట్ ని కంపెనీల వారీగా మండల వ్యవసాయ అధికారికి పంపాలని ఆదేశించారు. విత్తన చట్టం 1966 కి అనుగుణంగా విత్తన శుద్ధి కేంద్రాల యజమానులు వ్యాపార లావాదేవీలు నిర్వహించాలని లేని యెడల చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో ఎడిఎ. రాజ శేఖర్ మండల వ్యవసాయ అధికారి ప్రసాదరావు సిబ్బంది పాల్గొన్నారు.

## త్యాగధనుల పోరాట స్ఫూర్తిని మరువకూడదు

### రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్




విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జనవరి 03--దేశం కోసం ప్రాణత్యాగంచేసిన ఎందరోమహనీయులు, త్యాగధనుల పోరాట స్ఫూర్తిని ప్రతి భారతీయుడు మరువరా దని రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు.మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ప్రముఖ చరిత్రకారులు సయ్యద్ నసీర్ అహ్మద్ సహకారంతో ముస్లిం స్వాతంత్ర సమరయోధుల చిత్రాలతో రూపొందించిన 2025 నూతన ఆంగ్ల సంవత్సర క్యాలెండర్ ను మంత్రి ఫరూక్ వెలగపూడి సచివాలయంలోని తన పేషీ లో శుక్రవారం ఆవిష్కరించారు. బ్రిటిష్ తెల్ల దొరల పాలనలో ఉన్న భారత్ ను, తెల్ల దొరల పాలన నుండి విముక్తి చేసేందుకు కుల మతాలకు అతీతంగా, జాతి మత తారతమ్య బేధాలను పక్కనపెట్టి ఎందరో మహనీయులు స్వాతంత్ర్య ఉద్యమాన్ని వివిధ రూపాల్లో చేయడం జరిగిందన్నారు. ఇందులో ముస్లిం స్వాతంత్ర సమరయోధులు చేసిన ప్రాణత్యాగాన్ని మంత్రి గుర్తు చేశారు. స్వాతంత్ర సమరంలో దేశం కోసం పోరాడి అమరులైన వారి ప్రాణ త్యాగాలను మరువరాదని అన్నారు .భావితరాలకు కూడా వారి పోరాట స్ఫూర్తిని తెలియజెప్పేందుకు స్వాతంత్ర ఉద్యమ మహనీయుల చిత్రాలను సందర్భం వచ్చినప్పుడల్లా ప్రజలకు తెలియజేసే చైతన్య కార్యక్రమాలు నిర్వహించాల్సి ఉందన్నారు. దేశం కోసం పోరాడి అమరులైన మహనీయు లను ఆదర్శంగా తీసుకొని యువత నైతిక విలువలతో, క్రమశిక్షణతో, దేశం పట్ల అంకితభావంతో భారతదేశ పురోభివృద్ధిలో భాగస్వామ్యం కావాల్సిన అవసరం,ఆవశ్యకత ఎంతైనా ఉందని మంత్రి ఫరూక్ అన్నారు. ముస్లిం స్వాతంత్ర సమరయోధుల చిత్రాలతో క్యాలెండర్ ను రూపొందించడం పట్ల మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షుడు ఫారూక్ షుబ్లీ ని మంత్రి ఫరూక్ అభినందించారు. ఈ కార్యక్రమంలో లీగల్ టీం అధ్యక్షులు సలీం పాషా, ఏం హెచ్ పి ఎస్నాయకులు జాఫర్, షకీల్,అఫ్జల్,గౌరవ సలహా దారు ముఫ్తీఫరూక్ తదితరులు పాల్గొన్నారు. ముస్లిం స్వాతంత్ర సమరయోధుల చిత్రాలతో ముద్రించిన క్యాలెండర్-2025 పత్రులను 25 వేలకు పైగా దేశ వ్యాప్తంగా అందించనున్నారు.

## సాధించాలనే తపన ప్రతి విద్యార్థిలో ఉండాలి

### జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జనవరి 03-విద్యార్థులు చదువును విశ్లేషణాత్మకంగా, ప్రయోగాత్మకంగా తెలుసుకుని విద్యనభ్యసిస్తే ఉన్నత స్థితిలో రాణించగలుగుతారని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి అన్నారు. శుక్రవారం నంద్యాల పట్టణంలోని ఎస్పిజి పాఠశాలలోని జిల్లాస్థాయి సదరన్ సైన్స్ ఫెర్ కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. డీఈఓ జనార్దన్ రెడ్డి, సమగ్ర శిక్ష అభియాన్ అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ ప్రేమంత కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ విద్యార్థులు పాఠ్యాంశాలను కంఠస్థం చేసే రీతిలో కాకుండా విశ్లేషణాత్మకంగా, ప్రయోగాత్మకంగా తెలుసుకొని విద్యనభ్యసిస్తే ఉన్నత స్థితికి చేరుకోవడమే కాకుండా నాయకత్వ లక్షణాలు కలిగి ఉంటారన్నారు. పాఠశాలలో నిర్వహించే వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖన, సైన్స్ ఫెయిర్ లాంటి పోటీ అంశాలలో విద్యార్థులందరూ భాగస్వాములై సృజనాత్మకతను పెంపొందించుకోవాలని విద్యార్థులకు కలెక్టర్ ఉద్బోధించారు. విద్యార్థులు విద్యనభ్యసిస్తున్న వార్షిక పాఠ్యాంశాలతో పాటు అదనపు కరికులాన్ని పెంపొందించుకుంటే పోటీ పరీక్షల్లో నెగుకొచ్చే సామర్థ్యం కలిగి ఉంటారన్నారు. విద్యార్థులు ఖాళీ సమయాల్లో మొబైల్ ఫోన్లకు బానిస కాకుండా ఎల్లప్పుడూ మెదడుకు పని పెడుతూ మేధస్సును సంపత్తిని పెంపొందించుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రతికూల ఆలోచనలను పక్కనపెట్టి అనుకూల దృక్పథాన్ని అలవర్చుకొని తోటి విద్యార్థులు, ఉపాధ్యాయులు అందరితో క్రమశిక్షణతో మెలగాలన్నారు. చదువుతోపాటు ఆటపాటలు, ఏదో ఒక లైఫ్ స్కిల్ కచ్చితంగా కలిగి ఉండాలన్నారు. తాను చిన్నప్పుడు తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో అన్ని పోటీ పరీక్షల్లో పాల్గొనడం వల్లే కలెక్టర్ స్థాయికి ఎదగలిగానని ఆమె ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇలాంటి సైన్స్ ఫెర్ లలో పాల్గొంటే భవిష్యత్తులో జరిగే పోటీ పరీక్షలకు మంచి పునాదిగా ఉంటుందన్నారు. ఇలాంటి అవకాశాలను అందిపుచ్చుకొని విద్యార్థులు ప్రతి పోటీ అంశంలో పాల్గొనేందుకు ఉత్సాహం చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష సెక్టోరియల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించండి : సిఐటియు నాయకులు ధర్నా



--విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జనవరి 03-- నంద్యాల మునిసిపాలిటి డిస్ట్రిబ్యుషన్, వాటర్ వర్క్స్, పంప్ హౌస్లు. ఫిల్టర్ బెడ్స్, స్ట్రీట్ లైటింగ్ మరియు ఇతర విభాగములలో పనిచేయుచున్న కాంట్రాక్టు/ అవుట్ సోర్సింగ్ కార్మికుల సమస్యల పరిష్కరించాలని సీఐటీయూ నాయకులు మునిసిపల్ ఆఫీసు వద్ద ధర్నా నిర్వహించారు. ధర్నా అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని మున్సిపల్ అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు కే మహమ్మద్ గౌస్, జిల్లా ఉపాధ్యక్షులు తోట మద్దులు, పట్టణ అధ్యక్షులు లక్ష్మణ్, జిల్లా కార్యదర్శి పి వెంకట లింగం, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కృష్ణయ్య, నాయకులు, రామకృష్ణ, ఆదాము, రామాంజనేయులు, బసవయ్య,మురళి, బాల దుర్గన్న వీరితో పాటు మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## జనవరి 10న వైకుంఠ ఏకాదశి



మహానంది క్షేత్రంలో వెలసిన శ్రీ సీతారామ లక్మణ హనుమత్సమేత కోదండ రామస్వామి వారికి జనవరి 10 న వైకుంఠ ఏకాదశి మహోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి నల్లకాల్వ శ్రీనివాసరెడ్డి తెలిపారు. తెల్లవారుజామున 4 గంటలకు ప్రత్యేక అభిషేకార్చనల అనంతరం ఉత్సవమూర్తులను విశేషాలంకరణతో క్షేత్రంలోని ఉత్తరద్వారం వద్ద కొలువుతీర్చి అక్కడ ఉత్తర ద్వార పూజ, ప్రత్యేక అర్చనలు తిరుప్పావై సేవలు నిర్వహిస్తారు.తదుపరి కోదండరామాలాయంలో షుమారు 500 కేజీల వివిధరకాల సుగంధభరిత పుష్పములతో లోకకళ్యాణార్థం లక్ష పుష్పార్చన వైభవంగా నిర్వహించబడుతుందన్నారు. కార్యక్రమములు పోచా బ్రహ్మనందరెడ్డి,రామపుల్లమ్మ సహాయ సహకారంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు .

## మానవత్వం చాటుకున్న ఉపాధ్యాయులు

### -మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



మంత్రాలయం,జనవరి,3 : మంత్రాలయం మండల పరిధిలో ని రచ్చుమర్రి గ్రామంలోని ఉపాధ్యాయులు మానవత్వం చాటుకున్నారు ఆర్థిక సహాయం అందజేశారు. వివరాలు వెళితే.. మంత్రాలయం మండలం రచ్చుమర్రి గ్రామానికి చెందిన మృతుడు మజ్జిగ నాగేంద్ర గత నెల 22 వ తేదీన మాలపల్లి నుండి రచ్చుమర్రి గ్రామానికి ద్విచక్ర వాహనంపై వస్తుండగా రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు.మృతుని పిల్లలు మజ్జిగ రాజు, మజ్జిగ నందిని,మజ్జిగ రాజేశ్వరి, మజ్జిగ శివకుమార్ ఎంపియూపి పాఠశాలలో చదువుకుం టున్నారు. విషయం తెలుసుకున్న ఉపాధ్యాయులు ఆ కుటుంబానికి రూ.11 వేలను మృతిని భార్య నాగలక్ష్మి కి అందించి మానవత్వం చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎం రత్నకుమారి, వెంకటస్వామి,రాం ప్రసాద్,శ్రీనివాసులు, ఇబ్రహీం, హనుమంతు,శ్రీదేవి, శ్యామలత,ఈరన్న లు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ కళలను, కళాకారులను ప్రోత్సహించాలి: మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్

కర్నూలు, జనవరి 3(శ్రీచక్ర): సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింప చేసే కలలను, కళాకారులను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. శుక్రవారం టీజీవి ఫైన్ ఆర్ట్స్ అకాడమీ ప్రథమ వార్షికోత్సవం, నృత్యజ్యోతి ఫైన్ ఆర్ట్స్ అకాడమీ 25వ వార్షికోత్సవం పురస్కరించుకొని కర్నూల్ నగర శివారులో ఉన్న ఇండస్ స్కూల్ నందు మాంటిసోరి విద్యాసంస్థల సహకారంతో, ఏర్పాటుచేసిన సౌత్ ఏసియా పీస్ కాన్ఫరెన్స్ ఇంటర్నేషనల్ యూత్ కల్చరల్ ఫెస్టివల్ కు సంబంధించిన కరపత్రాన్ని ఆయన ఈరోజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టీజీ వెంకటేష్ మాట్లాడుతూ ఈనెల 12వ తేదీన స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని సౌత్ ఏసియా పీస్ కాన్ఫరెన్స్,మరియు యూత్ కల్చరల్ ఫెస్టివల్ ను 10, 11, 12 తేదీల్లో నిర్వహిస్తున్నట్టు తెలిపారు. అంతర్జాతీయ స్థాయిలో జరిగే ఈ కార్యక్రమానికి మన దేశానికి చెందిన 20 రాష్ట్రాలకు చెందిన ప్రముఖులు, కళాకారులతో పాటు ఆఫ్ఘనిస్తాన్, భూటాన్, నేపాల్, శ్రీలంక దేశాలకు చెందిన కళా కా రులు హాజరుకానున్నారని టీజీ వెంకటేష్ తెలిపారు. ఇన్ని రాష్ట్రాల కళాకారు లు, ఇన్ని దేశాల ప్రముఖు లు కర్నూలుకు రావడం ఇదే మొదటిసారి అని, ఇటువంటి కార్యక్రమాన్ని కర్నూలు నగర ప్రజలందరూ ఆస్వాదిస్తూ, అభినందించాలని టీజీ వెంకటేష్ కోరారు.



EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190